నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,25 అక్టోబర్ 2024 8 పేజీలు

# పెదవేగి మండలంలో చిరుత పులి సంచారం




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామపరిసర ప్రాంతాలలో చిరుతపులి సంచారిస్తున్నట్లుగా ఫారెస్ట్ అధికారులుగుర్తించారు. ఈసందర్భంగా పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకటేశ్వరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకుకొన్ని సూచనలు చేశారు. కావున ప్రజలు ఒంటరిగా ఎవరు పొలాలకు వెళ్ళారాదు చిన్నపిల్లలను బయటకి పంపరాదు ప్రజలు గుంపులుగా చేరి దానిని బెదిరించరాదు.పులి కనిపించిన యెడలవెంటనే పోలీస్‌వారికి తెలియపరచాలి .రాత్రి సమయంలో ఇంటి బయట లైట్‌లు ఆపివేయరాదు.గేదల మకామ్‌ల వద్ద రాత్రి సమయంలో లైట్‌లు ఆర్పీ వేయరాదు. అధికారులు చెప్పేవరకు పూర్తిగా తెల్లవారిన తరువాత మాత్రమే పొలాలకు ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లాలి అని సూచించారు. కొంతకాలం వరకు గ్రామంలో ప్రజలు పోలీసు అధికారులకు ఫారెస్ట్ అధికారులకు సహకరించాలని సూచించారు.

## ఇసుక ఉచితంగా అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- అక్రమంగా రవాణాచేస్తే వాహనాలు సీజ్ - పిడి యాక్ట్
- వలసపల్లిలో ఇసుక రీచ్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి




**ముసునూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్ధేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేశారు. గురువారం ఏలూరుజిల్లా ముసునూరుమండలంవలసపల్లి, యల్లాపురం లలో ఉచిత ఇసుక రీచ్‌లను ఆయన ప్రారంభించారు. తొలుత రాష్ట మంత్రి కొలుసు పార్ధసారధికి నూజివీడు ఆర్డిఓ యం.వాణి పూలమొక్క ను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఐదేళ్లుపాటు ఇసుకను ఇస్టారాజ్యంగా త్రవ్వేశారని, అంతటితో ఆగకుండా ఇసుక ధరలు పెంచి ప్రజలు, నిర్మాణదారులపై భారంమోపారన్నారు. అయితే ప్రజలకు ఇసుక కొనుగోలు బారం కాకూడదని, నిర్మాణ రంగానికి ఊతం ఇవ్వాలన్న ఆలోచనతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చామన్నారు. స్ధానికంగా ఎప్పటినుంచో ఇసుక లోడింగ్ పై జీవనోపాధి చేసుకుంటున్న కార్మికులు లోడింగ్‌చార్జీల కోసం రూ.400లు కోరడం జరిగిందని ఈపనులపై ఆధారపడి ఉన్నారు కాబట్టి, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్ధాయిలో కార్మికులకు లోడింగ్ చార్జి ఎంతమేర తగ్గించకలిగే పరిస్ధితివుందో పరిశీలించడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ల యజమానులు సమావేశమై ధర నిర్ణయించి వివరాలను సబ్ కలెక్టర్ కు అందజేస్తే వారు ఉప రవాణా కమీషనరు వారి పరిశీలనకు పంపడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్లో ఇసుక తీసుకువెళ్లి లారీల్లో లోడింగ్ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా, అధిక ధరకు ఇసుకను విక్రయించినా అటువంటి వారిపై పిడియాక్ట్ అమలు చేస్తామని

- తరువాయి 2లో..

## వైద్య సిబ్బంది అంకిత భావంతో

# పనిచేయాలి

- సేవల్లో నిర్లక్ష్యం వస్తే చర్యలు
- రూ.4 కోట్లతో ఆధునిక పరికరాలు
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్,ఎంపీ




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని పూర్తిస్ధాయిలో ప్రక్షాళన చేసి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించే దిశగా తీరదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మని,వైద్యసిబ్బంది అదేస్ధాయిలోజవాబుదారీతనం, అంకితభావంతో వైద్య సేవలందించేలా పనిచేయాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు.స్ధానిక జిల్లా కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది.పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి

- తరువాయి 2లో..

# బీసీలపై కపట ప్రేమ చూపించిన జగన్

- చొదిమెళ్ళలో గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సవిత




**ఏలూరు,మేజర్‌న్యూస్:** నా బీసీలంటూ కపటప్రేమను చూపించి మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డివారినే మోసం చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. బిసిలను అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. చొదిమెళ్ళలోని ఎంజేపీ గురుకుల పాఠశాలను ఏలూరు ఎమ్మెల్యే చంటితో కలిసి మంత్రి ఎస్.సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత మంత్రి సవితకు ఘనస్వాగతం లభించింది.

- తరువాయి 2లో..

# పకడ్బందీగా ప్రజా పంపిణీ వ్యవస్థ

- ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవు




**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజా పంపిణీ వ్యవస్థపై సివిల్ సప్లైస్ అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పేదవర్గాల అభ్యున్నతికి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పంపిణీ లో అవకతవకలకు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.కొంతమంది

- తరువాయి 2లో..

# వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

మొదటిపేజి తరువాయి

అత్యవసర పరిస్థితిలో రోగులు వస్తుంటారని,వారికి వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు.వైద్యసేవల లోపం కారణంగా ఎటువంటి మరణం సంబవించకుండా డాక్టర్లు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు.ఇప్పటికే4కోట్ల రూపాయల తో ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నానన్నా రు.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విమాట్లాడుతూ ప్రధానసమస్యలైన వైద్యాధికారులు, వైద్యసిబ్బంది ఖాళీలభర్తీకి చర్యలుతీసుకోవాలని,అత్యవసర వైద్య విభాగాలలో సిబ్బందిని డెప్యూటేషన్‌పై నియ మించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకులకు వెయిటింగ్ హాల్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే బ్లడ్ బ్యాంకు నుండి బ్లడ్ యూనిట్లు ఉచితంగా అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రజాప్రతినిధులుగా తాముపూర్తిసహకారం అందిస్తామని అన్నారు.సమావేశంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు, జిల్లా ఆసుపత్రిసేవల సమన్వయాధికారి డా.బి.పాల్ సతీష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సిహెచ్.సుధాకర్,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం. శశిధర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## అక్రమ బియ్యంపై డిడి విజయశాంతి విచారణ

**– అదనంగా 1700 కేజీలు బియ్యం, చింతపండు అక్రమ నిల్వ**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల నందు గురువారం ఎం పీపీ ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన అక్రమ బియ్యం నిల్వ పై ఉన్నత అధికారులుకు ఫిర్యాదు చేయడం తో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గురువారం సాయంత్రంఈ మేరకు కళాశా లలో విచారణ చేపట్టారు. విద్యార్థినిలను విచారించగా విజయదశమి సెలవులు ముందే కళాశాల సిబ్బందితమతో బియ్యం వేరే గదిలోకి మోయించినట్లు తెలిపారు. అలానే ఎంపీపీ ఫిర్యాదుతో రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగాఅక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని విద్యార్థునులతోగది నుండి తుప్పల్లోకి సిబ్బంది మోయించినట్లు విద్యార్థులు విచారణలో తెలిపారు. ఈ నెలలో ఉండాల్సిన స్టాకు కాకుండా అదనంగా 34 బస్తాలు (1700 కేజీలు) బియ్యం అలానే 10 కేజీల చింతపండుఅక్రమంగా నిల్వ ఉంచి నట్లు డిడివిచారణ లో తేలింది. ఈ మేరకు ఐటిడిఏ పిఓకు నివేదికను అందజేస్తామని వారి ఆదేశాల మేరకు బాధ్యులుపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిడి తెలిపారు. అలానే ఆశ్రమబాలికలు పాఠశాలను డిడి విజయశాంతి తనిఖీ చేశారు. విద్యార్థినిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, రెవెన్యూసిబ్బంది,ప్రిన్సిపాల్ సలోని ఉన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం సంబంధిత నిర్వాహకులు సక్రమంగా అంద చేయకుండా ఇలా పక్క దారి పట్టించివాటిని మార్కెట్లో అధిక ధరలకు విక్రయించి సొమ్ములు చేసుకుంటున్న నేపథ్యంలో గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు అందాల్సిన మెను సక్రమంగా అందకుండా ఇలా పక్క దారి పట్టడం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గురుకుల కళాశాలలు, పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి విద్యార్థులు మెనూ పక్కదోవ పట్టుకుండా సక్రమంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాజీవ్ విగ్రహం తొలగింపు హేయమైన చర్య

**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** పుల్లేటికుర్రు సెంటర్‌లో చాలా సంవత్సరాలు నుండి ఉంటున్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం హేమమైన చర్య అని అంబాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత రాజీవ్ గాంధీ దే అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే యాదవిధిగా పెట్టాలని పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఇచ్చారు. లేని పక్షంలో కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. విగ్రహం మార్పుచేయని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరపు శివన్నారాయణ, మూలపర్తి మోహన రావు, నెల్లి వెంకటరమణ, అదుర్తి నారాయణమూర్తి, కడలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న రంపచోడవరంలో జాబ్ మేళా

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్–ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 26వ తేదీ (శనివారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు రెండు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్–ఎస్‌డిసి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి. రోహిణి తెలిపారు.

ఈ జాబ్ మేళాలో డైకిన్ , కేర్ ఫర్ యు అనే ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. కాబట్టి జిల్లా పరిధిలో 18 సం.రాలు నుండి 35 సం.రాలు మధ్య ఉండి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు బయోడేటా, పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.10,000/– నుండి రూ.20,000 వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సదవకాశాన్ని జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ రోహిణి విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరములకు www.naipunyam. ap.gov.in లేదా 6304634447, 9398338105 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఎంపీ పుట్టా మహేష్‌కి ఘన స్వాగతం



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:**ఎంపీ పుట్టామహేష్ యాదవ్‌కి తెలుగుదేశంపార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణ మోహన్ ఘనస్వాగతం పలికారు. బుట్టాయి గూడెం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శన కు వచ్చిన ఎంపీ మహేష్‌కి బుట్టాయిగూడెం నెహ్రూ బొమ్మ సెంటర్లో ఊహించని విధంగా ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలోనల్లూరికృష్ణమోహన్ దంపతులు, కరుటూరి ముసలయ్య, గన్నిన సూర్యచంద్రం, ధర్మరాజు తదితరులు ఉన్నారు.

## విలీన సమస్యలపై అమరావతి సచివాలయంలో వినతి

**ఎటపాక, మేజర్ న్యూస్ :** గత కొన్నిరోజుల క్రితం రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యా రాణికి ఎటపాక మండలం గ్రామానికి చెందిన అరకు పార్లమెంట్ కార్యదర్శి ముర్రా శ్రీను వాస్ విలీన మండలాల సమస్యలపై మంత్రికి విన్నవించుకున్నారు.ఆ నేపథ్యంలో గురువారం మంత్రి స్పందించి విలీన మండలాల్లో సమస్యలపై దృష్టి పెడతామని హామీ ఇవ్వడం జరిగింది అని, దీంతో అమరావతి నుండి మరల మంత్రి పిలుపు రావడంతో గురువారం అమరావతీ సచివాలయంలో గుమ్మడి సంధ్య రాణికి పలు సమస్యలు వివరించారు.

మండలంలోని పాఠశాలల భవనాలు, విద్యార్థుల కష్టాలపై వివరించారు. గోదావరి వరదలు,బాధితుల కష్టాలు, పోలవరం పరిహారం చెల్లింపులో గందరగోళం వంటి అంశాలపై ఆయనకు చెప్పామన్నారు.పోలవరం నిర్వాసితుల సమస్యలను విన్నవించారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యలు విద్యా,వైద్యం సమస్య పరిష్కరించాలని, ఎటపాక నుండి తురుబాక వరకు రోడ్డు పాడై గుంతలు, గుంతలుగా ఏర్పడి ఉందని, దానికి వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ సాగు, త్రాగునీటి కోసం ఇరిగేషన్ ఏర్పాటు చేయాలనీ, గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్లు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను భర్తీ చేయాలని అమరావతి సచివాలయంలో విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జెట్పీటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రైతు నాయకులు ముర్రా రామ్ ప్రసాద్, గిరిజన విభాగంకార్యదర్శి ఉయికే ముత్తయ్య, ఎస్సి సేల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత అలవాలా ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానంద్వారా ప్రజలకు అవసరమైన ఇసుకను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిని ప్రభుత్వం ఒక భాద్యతగా తీసుకుందని ముఖ్యమంత్రి స్థాయిలో ఉచితఇసుకవిధానం పర్యవేక్షింపబడుచున్న దన్నారు. తొలుత ఇసుకలోడింగ్‌చేస్తున్న కార్మికులతో లోడింగ్ చార్జీల విషయంపై రాష్ట్ర మంత్రి కొలుసుపార్థసారథి చర్చించారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డివో ఎం.వాణి,తహశీల్దారు పురుషోత్తమ శర్మ,యంపిడివో జి.రాణి,స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీలపై కపట ప్రేమ చూపించిన జగన్

మొదటిపేజి తరువాయి

ఈసందర్భంగా పాఠశాలతో పాటూ హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఆమె విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. భోజన, వసతి సదుపాయాలకు సంబంధించి అందుబాటులో ఉన్న వనరుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి సమాచారాన్ని సేకరించారు. ఈసందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఈ గురుకుల పాఠశాలకు శాశ్వత భవానాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత వైసిపి పాలనలో గురుకుల పాఠశాలల్ని భ్రష్టుపట్టించారన్న బిసిల ద్రోహిగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నిలిచి పోతారని మంత్రిధ్వజమెత్తారు.ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ చొదిమెళ్ళలోని గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మాణం విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకుళ్ళామన్నారు.ఈ విషయంలో మంత్రి సవిత సానుకూలంగా స్పందించారని, స్థలసేకరణ చేపడితే నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు చర్యలు చేపడతామని చెప్పారన్నారు. ఏలూరు సమీపంలో సుమారు 10 ఎకరాల స్థలాన్ని సేకరించి గురుకుల పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డి.పుష్పమణి,బీసీసంక్షేమ శాఖాధి కారిని నాగరాణి, తహశీల్దార్ జీవి శేషగిరి, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రజా పంపిణీ వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

ఎఫ్.పిషాపుడీలర్లు, ఎండియు నిర్వాహకులు లబ్ధిదారులకు కందిపప్పు, పంచదార పంపిణీలో అలసత్వం వహిస్తున్నట్లు నాదృష్టికి వచ్చింది అన్నారు. పంచదార నూరుశాతం అందు బాటులో ఉందని, కందిపప్పు అందుబాటులో ఉన్న నిల్వలను దృష్టిలో ఉంచుకొని పేద వర్గాల ప్రాంతాలలో తొలుత పంపిణీ చేయాలన్నారు. ప్రతి తహసిల్దారు ప్రతినెల మొదట తేదీ నుండి 17వతేదీ మధ్యఐదు ఎఫ్.పిషాపులను,ఐదు ఎండియులను విధిగా తనిఖీ చేసినివేదికలను సమర్పించాలన్నారు. ఎమ్.ఎల్.ఎస్ పాయింట్ల నుండి ఎఫ్.పి షాపులకు ఎంతస్టాక్ పంపినది వివరాలను సంబంధిత మండల తాహ సిల్దార్లకు తెలియజేయాలనిడిఎస్ఓకిసూచించారు.

ఎమ్ఎల్ఎస్ పాయింట్లను కూడా తనిఖీచెసి స్టాక్ భద్రపరచడంలో తగు జాగ్రత్తలు తీసుకున్నారా,ఎలకలు బెడదఉందాతదితర అంశాలను పరిశీలిం చాలన్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు ఏఏవై కింద కేంద్ర ప్రభుత్వం అనుమతుల మేరకు బియ్యం పంపిణీ ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు దాసిరాజు,కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వై.భవాని శంకరి, డిస్టిక్ సివిల్ సప్లైస్ మేనేజరు టి.శివ రామ ప్రసాద్, డిఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ శివశంకర్, సిపిఓ ఎం.మోహనరావు, తాహసిల్దార్లు, డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురైన విద్యార్థిని మృతి

**- జిల్లా కలెక్టర్‌కి ఫోన్ ద్వారా మెసేజ్ అందించిన వెన్నెల**
**- స్కూల్ యాజమాన్యం వేధింపులే కారణమని ఆరోపణలు**

**కలిదిండి,మేజర్ న్యూస్, తూర్పుగోదావరి జిల్లా** కొత్తపేట నియోజకవర్గం లోని చిలకలపాడు గ్రామనికి చెందిన చెక్కపల్లి బాబీ(ఫోటోగ్రఫీ) కూతురు చెక్కపల్లి వెన్నెలచెముడులంక గ్రామములో వున్న శ్రీషిర్డీసాయి విద్యానికేతన్ ఈ.ఎం స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నది .దసరా సెలవలు ఇవ్వటం లేదు అని తన తండ్రి ఫోన్ నుండి చెక్కపల్లి వెన్నెల డా. బి.ఆర్.అంభేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఫోన్ కి తన చదువుకుంటున్న స్కూల్ దసరా సెలవు వివటం లేదు అని సమాచారం పెట్టింది.జిల్లా కలెక్టర్ కి సమాచారం ఇచ్చినందుకు స్కూల్ డైరెక్టర్ ఉమారాణి వెన్నెలని టార్చర్ చెయ్యడం వల్లమనస్తాపానికిచెంది.చనిపోయింది. ప్రభుత్వ పాఠశాలలో సెలవులు ఎలా ఉంటాయో ప్రవేటు పాఠశాలలో కూడా అలానే సెలవు లు ప్రకటించిలని డిమాండ్ చేశారు.24గంటలలో విద్యాసంస్థలపై కఠిన చర్య తీసుకోవాలి వారిని శిక్షించలని డిమాండ్ చేశారు.వెన్నెల తండ్రి బాబీని ఓదార్చే మీకు మేము అండగా ఉంటాము



అని ఆంధ్ర తెలంగాణ రాధా –రంగా మిత్ర మండలి ఛారీ టబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)భరోసా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల కళ్యాణ్, బొడ్డు అజయ్, పవన్ కళ్యాణ్, భవాని, రాజు, దాసరి క్రాంతి పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి



కైకలూరు,మేజర్‌న్యూస్,స్థానిక వై.వి.ఎన్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి. ఉదయ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ మాట్లాడుతూ భారతదేశ అతిపెద్ద సామ్రాజ్య దేశం అని ఆ సామ్రాజ దేశం విజయవంతం అవ్వాలంటే 18 సంవత్సరాలు నుండి ప్రతి ఒక్కరు కూడా ఓటరుగా నమోదు కావాలని నమోదు చేసుకోవడమే కాకుండా ఎలక్షన్ వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ ఎండి ఇబ్రహీం తెలియజేశారు.

ఈ సందర్భంగా కళాశాల ఎన్. ఎన్. ఎన్. కో ఆర్డినేటర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు ఆవశ్యకత వాటర్‌గా నమోదు చేసుకోవలసిన బాధ్యత యువతి పైన ఉందన్నారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ ఇబ్రహీంకి కళాశాల తరఫున దుస్సాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు నుండి విశేష స్పందన రావటమే కాకుండా 18 సంవత్సరాల నిండినటువంటి ప్రతి ఒక్కరు ఓటు హక్కు ఫామ్ ని నింపి అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ ఎం హరిప్రసాద్ ఆర్థిక శాస్త్ర డాక్టర్ బి. వేదాంతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గృహోపయోగ వస్తువుల పై సర్టిఫికెట్ కోర్స్



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "గృహోపయోగ వస్తువుల తయారీ విధానం" పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించారు. కోర్సు ప్రారంభ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గృహోపయోగ వస్తువుల తయారీ విధానం పై అవగాహన కలిగి ఉండడం విద్యార్థులకు అవసరమని తద్వారా భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా ఎదగడానికి స్ఫూర్తి పొందుతారని అన్నారు.కోర్స్ కోఆర్డినేటర్ రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు కే రమేష్ మాట్లాడుతూ ముందుగా బాత్ సోప్ ,పినాయిల్ తయారీ విధానాన్ని గురించి నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు,వి వెంకట్ రావు,డాక్టర్ ఎం విజయ్ కుమార్, టీవీఎస్ పద్మావతి,ఎం కృష్ణ చైతన్య,డాక్టర్ పి ఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పంటల భీమా లబ్దిని కౌలుదారు రైతాంగానికి అందించాలి



ఏలూరు,మేజర్‌న్యూస్: కౌలుదారులకు, రైతులకు ఆర్థిక భీమా పెంపొందిస్తూ పంటల భీమా లబ్దిని కౌలుదారు రైతాంగానికి అందించేందుకు అధికారులు పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల ప్రత్యేక కమీషనరు బి. రాజశేఖర్ జిల్లా కలెక్టర్లకు, వ్యవసాయ ఉధ్యాన అధికారులకు సూచనలు చేశారు. గురువారం అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లతో, వ్యవసాయ, ఉధ్యాన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కౌలుదారు రైతాంగానికి పంట రుణాల కల్పన, రైతులు స్వచ్ఛందంగా భీమా నమోదు చేసుకోవడం అంశాలపై దిశా, నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, ఉధ్యానవన శాఖ డిడి రామ్మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజరు నీలాద్రి, తదితరులు కూడా హాజరయ్యారు.వాలంటరీ ఇన్సూరెన్స్ తోపాటుగా కౌలురైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.బ్యాంకర్ల సహకారంతో అవసరమైన పంట రుణాలను మంజూరు చేస్తామన్నారు. కౌలు రైతులకు ఖరీఫ్ కాలానికి పంట రుణాల మంజూరు చేస్తామన్నారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రంగాలు పాటుపడాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ డ్రైమోడల్‌గా తీసుకొని రైతులకు అవగాహన పెంపొందిస్తూ భీమా పరిహారాలు, పంట దెబ్బతిన్న సమయంలో భీమా పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## నేడు కొమడవోలు- ఆటోనగర్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు 4 సెక్షన్ పరిధిలో ఉన్న 11 కెవి కొమడవోలు- ఆటోనగర్ ఫీడర్ పరిధిలోగల ఆటోనగర్,కొమడవోలు,తూర్పు లాకులు, సాయి నగర్ లైన్లో గల చెట్లు నరుకుటకు శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్న 1 గం.ల వరకు పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## చేపల చెరువు వివాదానికి పెద్దల ఒప్పందంతో తెరదించాలి

**- మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా జరుగుతున్న 100 ఎకరాల చేపల చెరువు వివాదం పెద్దల ఒప్పందంతో ఒక అంగీకారానికి వచ్చి తెరదించాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు చేపల చెరువు రైతులతో కలిసి కమ్మిలి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 ఎకరాల వివాదంలో ఎన్డీఏ కూటమి నాయకుల ప్రస్తావన వచ్చింది కాబట్టి తాను స్పందించాల్సి వచ్చిందన్నారు. గతంలో ఒకరికి అయిన అగ్రిమెంట్ ని అడ్డుకొని పది సంవత్సరాల లీజు రాయించుకోలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం లీజు కాలం 2 లేదా 3 సంవత్సరాలు జరుగుతుందని, పది సంవత్సరాలు ఎక్కడా లేదన్నారు.పార్టీలకు సంబంధం లేకుండా రైతులు, లీజు దారులు ఒక వేదిక మీదకు వచ్చి పెద్దల ఒప్పందంతో సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైకాపుల రామాంజనేయులు, పంజా ఏసు, మై కాపుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.1 లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్‌కు విరాళం సమర్పించిన భక్తులు హైదరాబాద్ నగరానికి చెందిన కంచర్ల జానకిమంగారావు గురువారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీ వకుళమాత నిత్య అన్నదాన సదనము నంద జి.జానకి రామయ్య పేరున నిత్య అన్నదాన పథకానికి రూ1 లక్ష 116లు విరాళాన్ని అందించారు. ఏ ఈ ఓ నటరాజ్ దాతకు అన్నదానం బాగుండును శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

## పలు వార్డులలో పర్యటించిన కమిషనర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలువార్డులలో మున్సిపల్ కమీషనర్ యం.అంజయ్య గురువారం పర్యటించారు. శాని టేషన్, సచివాలయాలు, డంపింగ్ యార్డ్ తదితర వాటిని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సమిష్టి కృషి





**– 31కి ప్రాదేశిక నియోజకవర్గాల జాబితాలను సిద్ధం చేయాలి**

**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియపై రెవిన్యూ,జల వనరుల శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూనీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ 21న ప్రారంభమైందని, నవంబర్ 29తో ముగుస్తుంది అన్నారు. ఓటర్ల జాబితాతయారు చేసిన అనంతరం తాహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ నందు తప్పక ప్రదర్శించాలని ఆదేశించారు.ఈనెల 22 నుండి 31వరకు జలవనరులశాఖ సహా ఇంజనీరు,తాహసిల్దారు ద్వారా ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా జాబితా సిద్ధంచేసి, 31న ప్రాదేశిక నియోజకవర్గాల జాబితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు.నవంబర్1,2తేదీల్లో అభ్యంతరాలు ప్రకటన,నవంబర్ 3 తేదీన అభ్యంతరాలు పరిష్కారం,అనంతరం మూడో తేదీనే ప్రాదేశిక నియోజకవర్గాల తుది ప్రకటన చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6 నుండి 10వ తేదీ వరకు భూయజమానుల జాబితా, ఓటర్ల జాబితాను ఆర్థరైజ్డ్ రెవెన్యూ అధికారుల ద్వారా తయారు చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 11,12 తేదీల్లో ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు,13వ తేదీన అభ్యంతరాల పరిష్కారం, అదే రోజు ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా తుదిఓటర్లజాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.నవంబర్ 20వ తేదీన నీటి వినియోగదారుల సంఘాలకు,నీటి పంపిణీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. నవంబరు 21 నుండి 23 తేదీల మధ్య అన్ని నీటి వినియోగదారుల సంఘాల్లోని సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. నవంబరు 24 నుండి 26 తేదీల మధ్య నీటి పంపిణీ సంఘాలకు, నవంబర్ 27 నుండి 29 తేదీల మధ్య ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు,జిల్లానీటిపారుదలశాఖ అధికారి పి.నాగార్జునరావు, ఆర్డీవోలు దాసిరాజు,కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి,వై.భవాని శంకరి,ఇరిగేషన్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.వి.వెంకటేశ్వరరావు,జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు,నీటిపారుదల శాఖ డిఈలు,ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**– జెసి రాహుల్ కుమార్**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సంబంధితశాఖ అధికారులును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలునందు ఖరీఫ్‌ధాన్యం కొనుగోలుకు సంబంధించి రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు సివిల్ సప్లై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అన్నారు. వీటికి సంబంధించి రైతు సహాయక కేంద్రాల్లో 25 శాతం గన్ని బ్యాగులను భద్రపరుచుకోవాలని సూచించారు. వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లను రైస్ మిల్లులు వద్ద వెహికల్ మానిటరింగ్ అధికారులుగా నియమించటం జరిగిందన్నారు. వీరు కస్టోడియం అధికారులు



సహకారంతో రైస్ మిల్లుల వద్దకు ధాన్యం దిగుమతికి వచ్చిన వాహనాలను మూడు గంటలు లోపులో దిగుమతి చేయించే బాధ్యతను తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు,ఆర్డీవోలు దాసిరాజు,కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వై.భవాని శంకరి, సివిల్ సప్లైస్ డిఎంటి.శివరామకృష్ణ, డీఎస్ఓ ఎన్. సరోజ, ఏఎస్ఓ శివశంకర్, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, సివిల్ సప్లై డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పధకాల అమలులో గ్రామ పంచాయతీలకు పోటీ



**– ఉత్తమ ఫలితాలు సాధించే ఇద్దరు సర్పంచులకు పురస్కారం**

**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2025 జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో దేశవ్యాప్తంగా ప్రతీ జిల్లా నుండి ఇద్దరు సర్పంచులను ఎంపిక చేసి వారిని సత్కరించుటకు నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. కావున ఏలూరు జిల్లాలోని అందరు సర్పంచులు, పంచాయతీ సిబ్బంది కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై దృష్టి పెట్టి సంతృప్తి స్థాయిని నవంబర్ 30వ తేదీ నాటికి పొందుటకు చర్యలు తీసుకుని ఈఅవార్డు పొందుటకు పోటీతత్వంతో పనిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్‌ఈసందర్భంగా కోరారు. తొలుత ఈ విషయమై గురువారం కేంద్ర ప్రభుత్వపు ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో దృశ్య మాధ్యమ సమావేశము నిర్వహించి ప్రతిజిల్లా నుండి ఇద్దరు సర్పంచులను ఎంపిక చేసేందుకు మార్గదర్శకాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 10 కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహించి ఆ గ్రామములోని అర్హులందరకు పథకములు వర్తింపచేసి అందు నవంబర్ 30కీ ఆపథకాలలో సంతృప్త స్థాయిని సాధించిన సర్పంచుల వివరాలు జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా అధికారుల కమిటీ సమీక్షించి అందు ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసిన ఇద్దరు సర్పంచులను 2025 జనవరి 26న తేదీన ఢిల్లీలో గణతంత్ర దినోత్సవములో అవార్డుకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. హర్ ఘర్ జల యోజన, ప్రధాన మంత్రి ఆవాస యోజన (గ్రామీణ్),మిషన్ ఇంద్ర ధనుష్,ప్రధాన మంత్రి – జన్ ఆరోగ్య యోజన ,ప్రధాన మంత్రి ఉజ్వల యోజన,ప్రధాన మంత్రి మాతృ వందన యోజన,ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన,ప్రధాన మంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి పోషణ్ యోజన, రైతులకు,పశువుల,చేపల పెంపకందారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం వంటి కార్యక్రమాలు సంతృప్తి స్థాయిలోఅమలు ప్రాతిపదికగా తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్** :మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన,నూతన రక్షిత మంచి నీటిసరఫరా వాటర్‌ట్యాంక్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లంక సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## నేటి నుండి పశుగణన సర్వే : జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పశుగణన మాన్యువల్ బుక్‌ను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 2, 2025 వరకు నిర్వహించే పశుగణన సర్వేను కచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. జనాభా లెక్కింపువలే, పశు గణన లెక్కింపు కూడా ఎంతోముఖ్యంఅన్నారు.పశుసంవర్ధకశాఖ పథకాల రూపకల్పనకు ఈసమాచారం దోహదపడు తుందన్నారు. భారతదేశం అంతటా ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి 1919 నుండి పశుగణన నిర్వహించడం జరుగుతుందన్నారు. సాధు జంతువులు అయిన గేదెలు, ఆవులు,గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్,గాడిదలు,మిథిన్స్,యాక్స్, కంచరగాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్ళు అలాగే పక్షిజాతులలో కోళ్ళు, బాతులు, టర్కీకోళ్ళు, ఇతర కోడి జాతి పక్షుల వివరాలను ఈ పశు గణనలో సమాచారం సేకరించిన జరుగుతుందన్నారు. జిల్లాలోని 20మండలాలకు సంభందించి 248 ఎన్యుమరేటర్స్,41 సూపర్ వైజర్స్‌కి శిక్షణ ఇవ్వడం జరిగిందని,పశుగణన ఆన్ లైన్ లో జరుగుతుందన్నారు. బుక్లెట్ ఆవిష్కరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, సహాయ సంచాలకులు నోయల్ పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న వాహనం సీజ్ – కేసు నమోదు



**పెదపాడు,మేజర్ న్యూస్:** చేపల చెరువులకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారి ఆటలను కట్టిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్.వాహన తనిఖీలు నిర్వహించగా ఏపీ 39 యూయూ 3336 ఐషర్ ట్రక్కులలో చికెన్ వ్యర్థాలను చేపలచెరువులకు సరఫరా చేస్తున్నటు వాహనము అదుపులోనికి తీసుకుని డ్రైవర్,యజమానులుపై చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్సై కట్టా శారదా సతీష్ చికెన్ వ్యర్థాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.

# పండుగ వాతావరణంలో 'జయ్యవరపు' జన్మదిన వేడుకలు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి పుట్టినరోజు వేడుకలను గురువారం కె.జగ్గవరంలో ఆయన నివాసం వద్ద.వారి కుమారుడు సోమశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్మూర్తి అభిమానులు వందల సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియపరిచారు. ముందుగా ఆయన అభిమానులు శ్రీరామమూర్తికి శాలువాలతో సత్కరించి,పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియపరచి శ్రీరామ మూర్తి చేతుల మీదుగా కేక్‌ని కట్ చేయించి హ్యాపీ బర్త్ డే బాస్ అంటూ చప్పట్లు కొడుతూ పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జయ్యవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ. నాకు పుట్టినరోజు సందర్భంగాఇంటికి వచ్చి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేసినం దుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈరోజు తాను మరువలేనిదని అంటూ మరికొందరు దూర ప్రాంతాల నుంచి చరవాణి ద్వారా శు భాకాంక్షలు తెలియ పరిచారని,వారందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈకార్యక్రమంలో పోలవరం మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు, టి నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, జగ్గవరం పిఏ సిఎస్ మాజీ అధ్యక్షులు బొంతు సత్యనారాయణ,జయ్యవరపు వెంకటేశ్వరరావు, జగ్గవరం గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ భీమవరపు జగ్గయ్య, జయ్యవరపు శ్రీను, గుండు శీను,అగ్నిపర్తి బిక్షమయ్య,లింగారెడ్డి శ్రీను, నాగేశ్వరరావు అధిక సంఖ్యలో శ్రీరామమూర్తి అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆపన్న హస్తం అందిస్తున్న దాతలు

**– హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.సత్యప్రసాద్**



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:**పుట్టుకతోగానీ,ప్రమాదంలో గానీ శరీరఅవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు దాతలు ఆర్థిక సహాయం ద్వారా క్రొత్త జీవితం ప్రసాదించడం అభినందనీ యమని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్య ప్రసాద్ అన్నారు. మండలంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో గురువారం కాకర్ల శంకర రావు,వల్లూరి తాతారావు, రాజ్యలక్ష్మి,దోనేపూడి రాధిక ల ఆర్థిక సహాయంతో అత్తిలికి చెందిన పి.శ్రీనివాసరావు,ఏలూరుకు చెందిన సి. హెచ్.బాబురావు, మచిలీపట్నంకు చెందిన ఎ.ఏసుబాబు, వెన్నుతలకు చెందిన ఎన్. సత్యనారాయణ, కొండపావులూరుకు చెందిన పి. సుశీలమ్మ లకు కృత్రిమ కాళ్ళను అందచేశారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ఆపదలో వున్నవారిని ఆదరించడం మానవుల కనీస కర్తవ్యమని,కృత్రిమ కాళ్ళకు ఆర్థిక సహాయ మందించిన దాతలను అయన అభినందించారు. ఈ కార్యక్రమ ములో హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, హీల్ యూకె ప్రతినిధి జూలీ, పిన్నమనే ని సిద్దార్ధ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ డా.సి. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో స్వయం సహాయక సంఘాల్లోకి యానాదులు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** స్వాతంత్రం వచ్చినప్పటి నుండిఇప్పటి వరకు దానికి సంబంధించిన ఫలితాలు అందుకొని వర్గం ఏదన్నా ఉంది అంటే అది యానాదుల కమ్యూనిటీ అయి ఉన్నది. వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎటువంటి పథకాలు అందుబాటులోకి రావడం లేదు. వారికి కావాల్సిన కనీస వసతులను కూడా వారు అందుకోలేక పోతున్నారు. అటువంటి కమ్యూనిటీ వారికి కనీస పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పురపాలక సంఘం నందు 29 వార్డులో నివసిస్తున్న యానాదులను గుర్తించి వారిని స్వయం సహాయక సంఘ ములో చేర్పించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తొలి ప్రయత్నం చేయడం జరిగింది. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య ,మెప్మా సిబ్బంది సిటీ మిషన్ మేనేజర్ మోహన్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సత్యనారాయణ,ఫీల్డ్ చేసి గ్రూపులలో చేర్పించడం జరిగినది, మొదటి గా ఒక గ్రూపు ను ఏర్పాటు చేశారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీ

**– ప్రారంభించిన శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్**



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** పట్టణంలో ద్విచక్ర వాహనదారులందరూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కళాబృందాలచే ఒక వినూత్న కార్యక్రమం ఎమ్మెల్యే రోషన్ కుమార్ చేపట్టారు. బోసుబొమ్మ సెంటర్ నుండి పాత బస్ స్టాండ్ వరకు ఎవరైతే హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్నారో వారికి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్ధాలను వివరించి ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేశారు.

**– నా కోసం కాదు – మీ కోసం,మీ కుటుంబ భద్రత కోసం –**మీరు కనుక హెల్మెట్ ధరించకుండా బండి నడిపి ప్రమాదానికి గురి అయితే మీ మీద ఆశపెట్టుకున్న మీ కుటుంబం రోడ్డున పడుతుంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే తండ్రి,కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన కొడుకు,జీవితంలో మంచి స్థాయిలో ఉద్యోగం చేయాలనే ఆశపడే తల్లిదండ్రులకు పిల్లలు ప్రమాదానికి గురి అయితే నిరాశా, కన్నీరు తప్ప ఏమి మిగలదని అన్నారు. ప్రతి కుటుంబంలో ద్విచక్రవాహనం నడిపేవారు, కారు నడిపే వారు తప్పనిసరిగా ఉంటారు. ఏ కుటుంబం అయినా పెద్దదిక్కును కోల్పోతే ఆ కుటుంబం పడే బాధ అంతా ఇంతా కాదు. అలాంటి కుటుంబానికి ఏ ఇబ్బంది, ఆపద రాకూడదని నేను చేసే ప్రయత్నం మీకోసం,మీ కుటుంబం కోసం.మీ భద్రత కోసం అని గుర్తించుకోండి. కళా బృందాలు,కరపత్రాలు, మైక్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేసినప్పటికీ యువకులుగా మీలో మార్పు లేకుండా బండి నడిపి ప్రమాదానికి గురైతే మీ కుటుంబాలను మోసం చేసినట్లు అవుతుందని అన్నారు. మితిమీరిన వేగంతో బండి నడపటం, మద్యం సేవించి వేగంగా బండి నడపడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం,త్రిబుల్ రైడింగ్ ఇలాంటివి ఏవి మంచివి కావని ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకారం : ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు,మేజర్‌న్యూస్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరి బాబు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ యాదవ్ ని కలిసి కళాశాలకు సొంత భవనాల నిర్మాణం కొరకు ఎంపీనిధుల నుండి గానీ,రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి గానీ,లేదా కేంద్ర ప్రభుత్వ "పిఎమ్ ఉషా " పథకం ద్వారా గానీ నిధులను కేటాయించడానికి సహకారం అందించవలసిందిగా కోరారు. పార్లమెంట్‌సభ్యులు సానుకూలం గా స్పందించి కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం నందు నూతనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి చర్చించారు. ఎంపీని కలిసిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎం రాంబాబు,సిపిడిసి సభ్యులు ఎల్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు వి వెంకట్‌రావు ఉన్నారు.

## ఛాంబర్స్‌లో మాదకద్రవ్యాలు, పొగాకు రహిత ఎపి కార్యక్రమం



పాలకొల్లు,మేజర్‌న్యూస్: స్థానిక బిఆర్ఆర్ అండ్ జికెఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో నేడు మాదకద్రవ్యాలు ,పొగాకు రహిత ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ మద్దాల శ్రీనివాసరావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మానవ పరిణామ క్రమం లో మన ముందు తరం ఎంతో నిబద్ధత జీవించడం వలన నేటి ఈ అభివృద్ధికి బాటలు వేశారు. నేడు అందరూ తెలిసి చేస్తున్న తప్పులు భావితరంలో అభివృద్ధి కుంటుపడుతుందని కుటుంబాలు నాశనం అవుతాయని, అనుభవం కోసం మాదకద్రవ్యాలు వాడితే తిరిగి మానుకోవడం కష్టమని అన్నారు. దిన దినము మద్యపానం తాగేవారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని, అనుభవం కొరకు, ఎదుటివారి ప్రభావంతో మద్యం సేవించవద్దని,స్వా అనుభవంతో కాదు,సామాజిక అనుభవంతో ఆనందం పొందాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు, కళాశాల అకాడమిక్ అడ్వైజర్ నందుల సీతారామ రావు,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాంబాబు , మాధవి లత,కెమిస్ట్రీ ఇంచార్జ్ యు జానకి రామయ్య , బయోటెక్నాలజీ ఇంచార్జ్ అంజలి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి అఖిలభారత పశుగణన ప్రారంభం

**– పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సాయిబుచ్చారావు వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** నేటి నుండి నవంబర్ 21 వ తేదీ వరకు అఖిల భారత పశు గణన చేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సాయిబుచ్చారావు వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పశు గణన వలన ఆహార భద్రత కల్పించటలోనూ, జీవనో పాధి కల్పించటంలోనూ పశు గణన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దీనిపై రైతు సోదరులు అవగాహన కలిగి తమ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి పశు గణన - పాడి,పంటల అభివృద్దే దేశాభివృద్ధి

## - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు,మేజర్ న్యూస్: భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిస్తుందన్నారు. బ్యాంకర్లు అందించే ఋణాలపై అవగాహన కల్పించేందుకు,ఋణాలు పొందేందుకు త్వరలో నూజివీడు తమ క్యాంప్ ఆఫీస్ నందు ఒక ప్రత్యేక ఆఫీసరును నియమిస్తామని అందరూ సద్వినియోగం చేసుకోవలని అన్నారు. ఓసి లకు ధీటుగా ఎస్సి, ఎస్టీ, బిసి. లుకూడా వ్యాపారంలో ఎదగాలని దానికి తగిన సహాయ సహకారం ప్రభుత్వం తరపున అందిస్తానని మంత్రి అన్నారు.

## అంతర్జాతీయ లయన్స్ క్వెస్ట్ పై ఉపాధ్యాయులకు శిక్షణ



ఏలూరు,మేజర్ న్యూస్: అంతర్జాతీయ లయన్స్ సంస్థ వారి ప్రతిష్టాత్మక "క్వెస్ట్" కార్యక్రమంపై ఏలూరులోని గ్రీన్ సిటీలో ఉన్న లయన్స్ డిస్ట్రిక్ట్ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్లో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

గురు,శుక్రవారాల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులలో,యువతలో మంచి మార్పు తీసుకురావటానికి,వ్యక్తిత్వ వికాసానికి కృషి చేసే ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఉపయోగ పడుతుందన్నారు. క్వెస్ట్ ట్రైనర్ డాక్టర్ కె.లక్ష్మీమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక వికాసం,భావోద్వేగాలను నియంత్రించుకొనుట, కుటుంబ బాంధవ్యాలను మెరుగుపరుచుకొనుట తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జింగెల్ బెల్స్ పాఠశాల, ఏ.వి.ఆర్.విజ్ఞానకేంద్రం ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. లయన్స్ జిల్లా క్వెస్ట్ చైర్మన్ వి.సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రోగ్రాంలో లయన్స్ జిల్లా నాయకులు ఎం.శ్రీహరి,వి. రామారావు, ఎల్.వెంకటేశ్వరరావు, రీజియన్ చైర్మన్ ఎం.కృష్ణమోహన్, జోన్ ఛైర్పర్సన్ డాక్టర్ డి.సరస్వతి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వెస్ట్ బెర్రీ విద్యార్థులచే రూ.1లక్ష వరద బాధితులకు సహాయం



భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి వెస్ట్ బెర్రీ యాజమాన్యం,విద్యార్థులు విజయవాడ వరద బాధితులకు ఒక అక్షరాలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మేము సైతం అంటూ వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుగా రావడం ఎంత గొప్ప విషయం అన్నారు.

చిన్నతనం నుండే పరోపకారం చేయాలని ఆశయంతో ముందుకు నడుస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. చెక్కును అందజేసిన సందర్భంలో వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ ఎన్.మహేష్ కుమార్, ప్రిన్సిపల్ ఎస్. స్మిత, మిడ్ డే మీల్స్ కోఆర్డినేటర్ కె.కృష్ణారావు, విద్యార్థులు ఉన్నారు.

# 31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



ఏలూరు,మేజర్న్యూస్: 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటీయూసీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. గత 105 సంవత్సరాలుగా భారతదేశ కార్మిక వర్గానికి ఉద్యోగ వర్గానికి అనేక ఉద్యమాలు పోరాటాల ద్వారా 44 కేంద్ర కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటియుసికి ఉందన్నారు. ఈనెల 31 గురువారం ఏఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవం ఏలూరు నగరంలో కార్పొరేషన్లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది ఘనంగా నిర్వహించాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక కోట దెబ్బ ఎస్ ఆర్ వన్ వద్ద ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పోస్టర్ల ను ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కార్పొరేషన్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ పోరాడుతుందని పేర్కొన్నారు.. ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఈనెల 31 వ తేదీ గురువారం ఉదయం 8:30 గంటలకు ఏలూరు హెడ్ వాటర్ వర్క్స్ పంపుల చెరువు వద్ద పతాకావిష్కరణ సభా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె. భరత్ లోమి, ఎస్.ఎం.వి. సుబ్బారావు,ఎస్. కే.అలీ, బి .కే .దుర్గారావు, ఎం. ఆదినారాయణ, ఆర్. అప్పారావు, వాడపల్లి. వెంకటేశ్వరరావు, కే.శ్రీనివాసరావు, ఎం. సయ్యద్ బాజీ, ఎస్. గౌరీ శంకర్, ఎన్. అశోక్, టీ. శ్రీనివాసరావు, ఎస్. ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా త్రో బాల్ పోటీలకు రామ సింగవరం విద్యార్థులు ఎంపిక



పెదవేగి,మేజర్ న్యూస్: ఏలూరులో గురువారం జరిగిన ఎస్.జి.ఎఫ్ జిల్లా త్రో బాల్ ఎంపికల్లో పెదవేగి మండలం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ రామసింగవరం పాఠశాలకుచెందిన సిహెచ్ .దివ్యశ్రీ,పి.వంశీ సాయి,పి.లక్ష్మి పావని అండర్ 17 ఇయర్స్ విభాగంలో ను,టి.దిలీప్,కె. రాజశ్రీ,అండర్14 ఇయర్స్ విభాగంలో ఎంపికయ్యారు వీరిని. మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.బుధవాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.పద్మావతి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలకు కొప్పాక విద్యార్థుల ఎంపిక



పెదవేగి,మేజర్ న్యూస్ : ఏలూరు ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి అండర్14,17- బాల బాలికల త్రో బాల్ పోటీల్లో కొప్పాక జిల్లా పరిషత్ పాఠశాల నుండి అండర్ 14- బాల బాలికల విభాగంలో కె. భువనేశ్వరి, పి.నాగ దీప్తి, ఈ. బాల మణికంఠ, జె వెంకట్, జే ధనుష్ అండర్17- బాల బాలికల విభాగంలో పి. గౌరీ దేవి, ఎన్ లక్ష్మీ చరణ్య, పి తరుణ్ శ్రీరామ్, ఎన్ అభిషేక్ ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. ఆర్. శైలజ తెలిపారు. పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, పాఠశాల పిడి ఎం.శ్రీనివాసుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మెల్యే చొరవతో వేరే ప్రాంతానికి చెత్త తరలింపు



కైకలూరు,మేజర్న్యూస్ : కైకలూరు-ఏలూరు రోడ్డులో గత ప్రభుత్వం చెత్తను రోడ్డు ప్రక్కన వేయటంతో వాహనం దారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కైకలూరు లోని జగనన్న గ్రీన్ విలేజ్ కాలనీ వద్ద రోడ్డు వెంబడి దట్టమైన పొగ అరకిలో మీటర్ వరకు వ్యాపించి ఉంటుంది. ఈ ప్రాంతం దాటాలంటే ఊపిరి అందదు ఎదుటి వాహనం కనిపించదు దీనితో ప్రమాదాలు బారిన పడే పరిస్థితి నెలకొంది.

ఈ విషయంపై శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చెత్తను మరొక ప్రదేశంలో డంపింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు స్పందిస్తూ చెత్తను వేరే ప్రాంతానికి తరలిస్తున్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు. కామినేని మాట్లాడుతూ గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం కారణంగా కైకలూరు ప్రధాన మార్గంలోనే చెత్త దర్శనమిచ్చి అనేక విమర్శలకు తావిస్తుందని ప్రస్తుతం కైకలూరు స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకే అందరి సహకారం కావాలని శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు బురు బోయిన శ్రీనివాస్,ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులు పోలియో బారిన పడకుండా చూడాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:** పుట్టిన ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేసి, ఏ బిడ్డా పోలియో బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం పిల్లలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పోలియో చుక్కలను వేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతీ తల్లితండ్రులు వైద్య సిబ్బంది వాక్సిన్ చార్ట్ లో సూచించిన విధంగా తమ పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించి పోలియో బారిన పడకుండా చూడాల్సిన ప్రతీ తల్లితండ్రులపై ఉందన్నారు. అంతేకాక వైద్యాధికారులు తెలియజేసిన విధంగా పిల్లలకు నిర్దేశించిన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఇంచార్జి డీఎంహెచ్ ఓ డా.నాగేశ్వరరావు, జిల్లా ఆసుపత్రిసేవల సమన్వయాధికారి డా.బి.పాల్ సతీష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సిహెచ్. సుధాకర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం. శశిధర్, వైద్య సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని కూటమిపై వ్యతిరేకత పెరుగుతుంది

**– వైయస్సార్సీపి రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డీ రఘురామ్**



**తాడేపల్లిగూడెం/పెంటపాడు,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో వైసీపీ రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డీ రఘురామ్ నాయుడుని కస్పా పెంటపాడు, ఉమా మహేశ్వరం, యనాలపల్లి గ్రామాల నుంచి సుమారు 200 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. రైతు విభాగ అధ్యక్షుడుగా నియమితులు అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ తనను అభిమానిస్తూ అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు. నియోజకవర్గంలో ప్రతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. త్వరలోనే మళ్ళీ జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, మాజీ కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, ఎంపీటీసీ లు మార్లపూడి సుబ్బారావు, వీరమల్ల వెంకన్న, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్, నల్లమిల్లి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆపరేటర్ వాసును పరామర్శించిన బండారు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురం సౌత్ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నగుత్తుల వాసు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.

కొన్ని రోజులపాటు రాజమండ్రిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీతారాంపురం నార్త్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మాధవ నాయుడు వెంట కొండేటి శ్రీనివాస్, నడిపూడి కృష్ణ, మోసుగంటి శేఖర్ బాబు, పులపర్తి దత్తు, రెడ్డిం శ్రీను, కొణిదెల చిన్ని, కొల్లాటి హరికృష్ణ, కొల్లాటి వెంకటేశ్వర్లు, కర్రి ధన రాజు,చల్లా నాగరాజు, గాధం తేజ,మాదాసు రాము తదితరులు ఉన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు ఎస్పి వినూత్న కార్యక్రమం





**ఏలూరు,మేజర్న్యూస్:** రహదారి ప్రమాదాల నివారణ కొరకు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రు. ఈ కార్యక్రమంలో ఎం. నాగులపల్లి నేషనల్ హైవే పై గతంలో ప్రమాదానికి గురైన వాహనాన్ని నిలుపుదల చేసి ప్రమాదాలు జరుగుట వలన అనర్ధాలను గురించి ప్రజలకు అవగాహన కలిగించే లాగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిబ్బంది, మీడియా సిబ్బంది,ఉద్యోగస్తులు, ఉద్యోగ నిర్వహణకు వెళ్ళే సమయాలలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హితవు పలికారు. హెల్మెట్ లేనటువంటి వారిని జరిమానాలతో శిక్షించడమే కాకుండా ముందుగా వారికి హెల్మెట్ వలన కలిగేలాభాలను గురించి అవగాహనను కల్పిస్తామనిఎస్పీ పేర్కొన్నారు. ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన కుటుంబ సభ్యులతో వెళుతున్న దాన్ని గమనించి అతనికి హెల్మెట్ అతనికి అతని భార్యకి కూడా హెల్మెట్ ను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఇచ్చి హెల్మెట్ ఉపయోగాలను గురించి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, భీమడోలు ఇన్స్పెక్టర్ యు.జె.విల్సన్, ద్వారకా తిరుమల ఎస్ఐ సుదీర్ బాబు, భీమడోలు ఎస్ఐ సుధాకర్ డిస్టిక్ ట్రాఫిక్ రికార్డు బ్యూరో కానిస్టేబుల్ మధు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప.గో.జిల్లా డిఆర్ఓ ఉదయ భాస్కరరావు బదిలీ



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న జె.ఉదయ భాస్కరరావును బదిలీపై నెల్లూరు జిల్లా డిఆర్ఓగా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వు లను జారీ చేసింది. జె.ఉదయ భాస్కరరావు స్థానంలో ఎం.వెం కటేశ్వర్లును పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓగా నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది.

## గిరిజన బాలుర హాస్టల్ తనిఖీ చేసిన జెసి దాత్రిరెడ్డి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లి మండలంలో గురువారం జెసి పి. దాత్రిరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలు జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్ను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు చదువు పట్ల ఆరా తీశారు. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## హెల్మెట్ మన ప్రాణాలకు రక్షణ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న ద్విచక్ర వాహన దారులకు జరిమానా విధించి,హెల్మెట్ వల్ల ఉపయోగాలు,వాడక పోతే నష్టాలు గురించి అవగాహన కల్పించిన ఎస్సై సుధీర్, మండలంలోని ఎం నాగులపల్లి అడ్డరోడ్ వద్ద గురువారం సాయంత్రం స్థానిక ఎస్ ఐ తమ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించి జరిమానా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్ట్, లేకపోతే ఫైన్లు తీవ్రంగా ఉంటాయని వాహనదారులను హెచ్చరించారు. హెల్మెట్ పెట్టుకోకపోతే వెయ్యి ఫైన్, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే రెండు వేల పైన ఉంటుందని ఎస్సై తెలిపారు.

## మద్యం సీసాలు స్వాధీనం - ఒకరి అరెస్ట్



**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** ఒక వ్యక్తి అక్రమముగా మద్యం సీసాలు కలిగి ఉన్నట్లు రాబడిన సమాచారం మేరకు దాడి చేసి గురువారం మేకల స్వామిని అదుపులో తీసుకున్నట్లు ఎస్ ఐ శుభ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అతని వద్ద 7 బీర్లుసీసాలు,ఒక మెక్ డౌల్ ఫుల్ బాటిల్ను స్వాధీనం చేసుకున్నట్లుఎస్సై తెలిపారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర మోటార్ బైక్‌ల దొంగలు అరెస్టు






**– సుమారు రూ.9 లక్షల విలువైన19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలను నివారించడంలో జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు,అడిషనల్ ఎస్పి(అడ్మిన్) ఎన్.సూర్య చంద్ర రావు,నూజివీడు డిఎస్‌పి కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.సత్య శ్రీనివాస్ ,వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో నూజివీడు టౌన్ సిఐకి రాబడిన సమాచారం మేరకు ది గురువారం రాజీవ్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖి చేయ్యుచుండగా నూజివీడు టౌన్ రామన్నగూడెం రోడ్ వైపు నుండి రాజీవ్ సర్కిల్ వైపుకు ఒక మోటార్ సైకల్ పై ముగ్గురు వ్యక్తులు వస్తూ పోలీసు వారిని చూసి పారిపోవటానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని వారిని విచారిచారు. ఈ ముగ్గురు నిందితులు గత సంవత్సర కాలంగా నూజివీడు టౌన్ పిఎస్ –6, ఏ.కొండూరు పిఎస్ – 1,బందరు తాలూకా పిఎస్ –1, మైలవరం పిఎస్–2, తిరువూరు పిఎస్ –1, ఒంగోలు 1 టౌన్ పిఎస్ – 1,కృష్ణ లంక పిఎస్ 2, సత్తుపల్లి పిఎస్– 1,చింతలపూడి పిఎస్ –1,3 మోటార్ సైకల్స్‌ను మొత్తం 19 ద్విచక్ర వాహనాలను వారి వద్ద నుండి స్వాదీన పరచుకుని నిందితులను అరెస్టు చేయడం జరిగింది. నిందితులు బత్తుల పవన్ కల్యాణ్ సత్తుపల్లి,భీమిరెడ్డి సీతారామిరెడ్డి, ధనికొండ రమేశ్ ను అరెస్టు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఈ కేసులులలో రికవరీ చేయబడిన బైకులలో ఈ క్రింది తెలిపిన మూడు బైకులపై ఎటువంటి ఫిర్యాదులు లేనందున వాటిని స్టేషన్‌లో బద్రపరచడం జరిగింది. బైకులను పోగొట్టుకున్న వ్యక్తులు తగిన ఆధారాలతో నూజివీడు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ని సంప్రదించవలసినదిగా కోరారు.

# ప్రపంచశాంతికి ఐక్యరాజ్యసమితి దోహదం




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక సి హెచ్.ఎస్. డి. సెయింట్ థెరిసా మహిళా కళాశాలలో సాంఘిక శాస్త్రాల విభాగాధిపతి డా.పి రత్న మేరీ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియ క్రీస్టియ ప్రపంచ శాంతిని పెంపొందించటలో ఐక్యరాజ్యసమితి పాత్ర అనే అంశంపై సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ వారు ప్రెసిడెంట్ పి.వి. రమణ, చైర్పర్సన్ లయన్ వి.వెంకటేశ్వరరావు , లైన్స్ క్లబ్ సభ్యులు హేమ సుందర్ ఐక్యరాజ్యసమితి గూర్చి విశదీకరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఆర్.చిట్టమ్మ 'ప్రపంచ శాంతిని కాపాడుటలో ఐక్యరాజ్యసమితి పాత్ర 'అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినులకు హేలాపురి లయన్స్ క్లబ్ సహకారంతో కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.పి.జ్యోతి కుమారి,అప్లైడ్ సైన్స్ శాఖాధిపతి కూడా పాల్గొన్నారు.

# నవంబర్ 30కి భూసేకరణ పూర్తి





**– ఎన్ హెచ్ 365 బిబి విస్తరణలో రైతుల పత్రాలు పరిశీలించిన జెసి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** జీలుగుమిల్లి – పట్టిసీమ ఎన్‌హెచ్ 365 బిబి రహదారికి నవంబర్ నెల ఆఖరి కల్లా భూసేకరణ పూర్తి చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి వెల్లడించారు. గురువారం జీలుగుమిల్లిలోని ఎంపీడీవో కార్యాలయం హాల్ నందు భూమి కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించి భూమి పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ దాత్రిరెడ్డి మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలంలో రోడ్డు విస్తరణలో ఉన్న ఐదు గ్రామాలు రౌతుగూడెం,పి నారాయణపురం, పి.అంకంపాలెం, తాటాకులగూడెం, బర్రింకలపాడు గ్రామాల రైతుల రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. మొత్తం ఐదు గ్రామాలలో కలిపి 20ఎకరాలు ప్రైవేట్ భూమి పోతున్నట్లు వెల్లడించారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందించనున్నట్లు వెల్లడించారు. భూమిలో ఉన్న చెట్లకు మోటార్లు షెడ్లుకి ఇతర ఏ వస్తువులున్నా పరిహారం అందిస్తామని వెల్లడించారు.

– పట్టాదారు మరణిస్తే – రహదారి విస్తరణలో భూమి ఉండి పట్టాదారు మరణిస్తే వారి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ ఎంసి)లో ఉన్న కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు అందరి సంతకాల సేకరణ చేసి కుటుంబంలోని ఒక వ్యక్తికి భూమికి సంబంధించిన సొమ్మును జమ చేయడం జరుగుతుందని అన్నారు. కొందరు కుటుంబ సభ్యులు సంతకాలు చేయకుండా నిరాకరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అవగాహన లోపంతోనే ఇలాజరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఎటువంటి అనుమానాలు ఉన్న తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించం డని అలాగే తమ సిబ్బంది తమ గ్రామాలలోకి వచ్చినప్పుడు విషయాన్ని తెలియజేస్తే పూర్తి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.ఒకవేళ కుటుంబ సభ్యులు సంతకాల సేకరణ చెయ్యకపోతే వారికి చెందాల్సిన సొమ్ము సివిల్ డిపాజిట్ పేరుతో కోర్టు వారికి అందజేయడం జరుగుతుందని అటువంటి సొమ్మును మళ్ళీ తిరిగి తెచ్చుకోవాలంటే ఇబ్బందులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సందీప్ గౌడ్,ఎన్ హెచ్ అథారిటీ అధికారులు,వీఆర్వోలు దివ్యమాధురి, అశోక్, బుల్లబ్బాయి. రాంబాబు రైతులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**– వైద్యులు,సిబ్బంది పని తీరుపై అగ్రహం**
**– నర్స్ సస్పెన్షన్‌కు ఆదేశం**





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ఇటీవల తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి లో సిబ్బంది పై ఆరోపణల నేపథ్యం, అక్కడ జరుగుతున్న పరిణామాలపై శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్య ప్రదర్శనపై ఇటీవల వార్త కథనాలు ప్రసారం అవ్వడం దానిపైన అధికారులు తనిఖీలు చేసిన నివేదికల ఇవ్వడం కూడా జరిగింది. వీటిపై స్పందించిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని ప్రతి విభాగంలోను ఆయన రోగుల యోగక్షేమాలను, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల బాలింత ప్రసవం పై ఆయన సిబ్బందిపై వారి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ చేస్తున్న సమయంలో 80 ఏళ్ల వృద్ధుడికి చికిత్స కుదరదు అంటూ ఏలూరు ఆసుపత్రికి రిఫర్ చేయడం పైన ఆయన సూపర్డెంట్ను నిలదీశారు. మీరు చేసే తప్పులకు అధికారులకు సమాధానం చెప్పాల్సి వస్తుందని ఈ ఘటనలో మరోసారి పునావురావృతం అయితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. బాలింత ప్రసవ సమయంలో డ్యూటీ లో ఉన్న నరస్సును సస్పెండ్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో అన్ని సదుపాయాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వాన్ని కోరానని దీనికి సానుకూలంగా సంబంధితశాఖ మంత్రి స్పందించారని తెలిపారు. శాసన సభ్యులతో కూటమి నాయకులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2 వేల కోట్లతో పోలవరంలో నౌకాదళ ఆయుధ గారం

**– కేంద్రం సుముఖం – ప్రాజెక్టుకి రూ.2500 కోట్లు మంజూరు**
**– మరో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు కృషి**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** రానున్న 5 ఎళ్ళల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం పనుల నిర్మాణానికి రూ.2500 కోట్లు మంజూరయ్యాయి. రూ.2 వేల కోట్లతో పోలవరంలో నౌకాదళ ఆయుధ గారం ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం సుముఖంగా ఉందని అన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ మరొకటి ఏర్పాటు చేసేం దుకు కేంద్ర మంత్రితో మాట్లాడతాం చదువుతూనే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ స్పష్టం చేశారు. బుట్టాయి గూడెం మండలంలోని ఇప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ని గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేశామని ప్రస్తుతం కంపెనీ రూ.17,500 గిట్టుబాటు ధర ఇస్తున్నట్లు తెలిపారు. ఆక్వా రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేశామని త్వరలోనే పనులు ప్రారంభమవ ుతాయని వివరించారు.నూజివీడు ట్రిబుల్ ఐటీ అభివృద్ధికి రూ.1 3 కోట్లు మంజూరు చేయించానని ఆయన తెలిపారు. నా పేరు చెప్పుకొని కొంతమంది చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నారని తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఫిర్యాదు చేయాలని కోరారు. నాకు ఎక్కడ రూపాయి తీసుకునే అవసరం లేదని నాకున్న కంపెనీల నుండి వచ్చే ఆదాయం చాలని అన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, పోల వరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణ మోహన్, సీనియర్ నాయకులు గద్దె అబ్బులు, జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు తదితరులు ఉన్నారు.